రాగిడి ని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

మల్లాపూర్ : హెచ్‌బీ కాలనీ డివిజన్లో టిఫిన్ సెంటర్ వద్ద బజ్జీలు వేస్తు ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



చర్లపల్లి డివిజన్ ఇందిరా గృహకల్ప కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

నేరేడ్‌మెట్‌లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్లాపూర్, మే 3 : మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే శుక్రవారం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ కాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జంపాల్ రెడ్డి, బోదాసు రవి, బాల్ రాజ్, కత్తుల రాజ్‌కుమార్, అశోక్, సాయికుమార్, నవీన్‌గౌడ్, పూస రమేశ్, వసంత రావు, శివాజీ, మోహన్, హరినాథ్‌రెడ్డి, భూపాల్‌గౌడ్, జయపాల్, నరహరి, అజయ్, కుమార్, చక్రవర్తి, నిసార్ అహ్మద్‌గోరి, శేఖర్‌గౌడ్, నరేందర్, మహిళా నాయకులు అలివేలు, భారతి, రత్నమాల, శ్రీవాణి, భూలక్ష్మి, లక్ష్మి, లావణ్య, శారద, కొమురమ్మ పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి

చర్లపల్లి : ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఇందిరాగృహ కల్ప కాలనీ, చర్చి కాలనీ ప్రాంతాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఎమ్మెల్యే ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కనకరాజుగౌడ్, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, జయకృష్ణ, గిరిబాబు, బొడిగె రాజు, సారా అనిల్, కొమ్ము సురేశ్, సంపత్, రాఘవరెడ్డి, కొమ్ము రమేశ్, శ్రీకాంత్‌రెడ్డి, దాసరి కనకయ్య, రఫీక్, నర్సింగ్‌రావు, బాల్‌రాజు, రవి, రాజు, మధు, మహిళలు పాల్గొన్నారు.

ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలో..

భవాని నగర్, కుషాయిగూడ పారిశ్రామిక వాడ, పంచవతి కాలనీ ప్రాంతాల్లో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి జహంగీర్ పాషా, బీఆర్ఎస్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు బేతాల బాల్‌రాజు, శేర్ మణెమ్మ ఇంటింటాప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కుమార్‌స్వామి, రహీం, శిరీషారెడ్డి, రాజేశ్వరి, శోభారాణి, దుర్గా, పద్మ, శ్రావణ్, రాములు, యాదగిరి, రమాతులసి, మురళిపంతులు, గొల్లి శ్రీనివాస్, చిన్నారావు, గిరి, యాకయ్య, హరినాథ్ పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి.. బలం బలగం

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

నేరేడ్‌మెట్ : బీఆర్ఎస్ కార్యకర్తలే పార్టీకి బలం బలగం అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ గారి అడుగుజాల్లో నడుస్తూ బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరువు తాండవం చేస్తుండగా.. మోదీ మాయ మాటలకే సరిపోతుందన్నారు. కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, రావుల అంజయ్య, కరంచంద్, జీకే హన్మంత రావు, మధుసూదన్‌రెడ్డి, రమేశ్, విక్రమ్ వసంత్, నవీన్, బాలరాజు యాదవ్, శంకర్ రావు, రాజు, అర్జున్, గబ్రియల్, శోభ, రమా, ఉమా, ప్రమీల, రుబీనా, పద్మ, జయమ్మ, భవిత, నవనీత, రేణుక, దీపిక పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో గెలుపు తథ్యం

మల్కాజిగిరి, మే 3 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు తథ్యమని ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. అల్వాల్, మచ్చబొల్లారం డివిజన్లలో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలన సజావుగా జరిగిందని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు పరచడంలో విఫలమైందని అన్నారు. రాగిడిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, డోలి రమేశ్, ఢిల్లీ పరమేశ్, మల్లేశ్ గౌడ్, శోభన్‌బాబు, నార్ల సురేశ్, రాజేశ్, హనుమంత్, మల్లేశ్, గిరి, లింగారెడ్డి, శ్రీనివాస్, యాదగిరిగౌడ్, నందిని, శ్రీమతిరెడ్డి, సరిత, సులోచన, సుభాషిని పాల్గొన్నారు.

కీసర, మే 3 : మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని కీసర మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని స్నేహా కాలనీలో బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఇంటింటికీ తిరిగి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుర్రం మల్లారెడ్డి, చినింగని కృష్ణ, మంత్రాల వెంకటేశ్, పేపర్ రమేశ్, చినింగని బాల్‌రాజ్, రాగుల రమేశ్, రాగుల భాస్కర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం..

మేడ్చల్, మే 3 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మేడ్చల్ పట్టణంలో కౌన్సిలర్ కౌడే మహేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎంపీ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ వార్డు సభ్యుడు కౌడే నాగేందర్, ప్రధాన కార్యదర్శి విష్ణుచారి, ప్రచార కార్యదర్శి భాస్కర్‌యాదవ్, శ్రీశైలం, శైలేందర్, విజయకుమార్, రఘు, రాజు, బాబుగౌడ్, బాల మల్లేశ్, చింటు, నాగరాజు, ధృవరాజ్, మనీష్‌రెడ్డి, రవి అఖిల్, సాయి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేయాలని శామీర్‌పేట మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. ఎంపీపీ ఎల్లూభాయిబాబు, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, డైరెక్టర్ భూమిరెడ్డి, నాయకులు సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, అంజిరెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

- శామీర్‌పేట



కీసరలో.. ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాచారంలోని ఏపీ ఫుడ్స్ ప్రాంతంలో బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. పాదయాత్ర చేపట్టి, బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాగునీరు అందించిన మీకు ఓటు వేస్తామని ప్రజలు హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- ఉప్పల్



మేడ్చల్ కలెక్టరేట్ : దమ్మాయిగూడలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ వసుపతి రమేశ్ గౌడ్, నాయకులు

మేడ్చల్ కలెక్టరేట్ : రాంపల్లిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పరమేశ్, నాయకులు

మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని కాప్రా డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు బైరి నవీన్‌గౌడ్ అన్నారు. నిర్మల్‌నగర్, కందిగూడలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని కోరుతూ నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు బైరి భాస్కర్‌గౌడ్, వస్త్రాల వెంకటేశ్, రవీందర్‌రావు, చందు, ఎండీ గౌస్, శ్రీనివాస్, సారా మాధురి పాల్గొన్నారు.

- కాప్రా



ఏఎస్‌రావు నగర్ డివిజన్ భగవాన్ కాలనీలో.. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

అల్వాల్ సర్కిల్‌లో ప్రచారం చేస్తున్న ఎంబీసీ మాజీ చైర్మన్ నందికింటి శ్రీధర్, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

రాగిడి లక్ష్మారెడ్డిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిస్తామని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ అన్నారు. చిలుకానగర్‌డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా అందరికీ న్యాయం చేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు నెర్ధం భాస్కర్‌గౌడ్, జగన్, రవి, ప్రకాశ్, లావణ్య, శ్రీనివాస్, రాహిలమ్మ, సంతోష్, సికిందర్, రహీం పాల్గొన్నారు.

- రామంతాపూర్

మేయర్ జక్క వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మేడిపల్లిలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

– పీర్జాదిగూడ

బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మేయర్ బుచ్చిరెడ్డి

– బోడుప్పల్

శామీర్‌పేట మండల బీఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి తాళ్ల జగదీశ్ గౌడ్ తన జన్మదినం సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

- శామీర్‌పేట

నాలా పూడికతీత పనులు ప్రారంభం

నాగారం మున్సిపాలిటీ 7వ వార్డులో నాలా పూడికతీత పనులను శుక్రవారం కౌన్సిలర్ గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్ ప్రారంభించారు. రానున్న వర్షాకాలంలో నేపథ్యంలో ముందస్తుగా నాలా పూడికతీత పనులు చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. ప్రజలు ఇబ్బంది కలుగకుండా పూడికతీత పనులను పూర్తి చేస్తామన్నారు.

- మేడ్చల్ కలెక్టరేట్

పోచారంలో..

ఘట్‌కేసర్,మే 3 : మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలు, మండల గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. ప్రచార కార్యక్రమంలో పోచారం చైర్మన్ కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఆస్తికోసం చిత్రహింసలు

ఘట్‌కేసర్ : ఆస్తికోసం భార్య, పిల్లలు భర్తను చిత్రహింసలకు గురిచేసిన ఘటన ఘట్‌కేసర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఈ విషయం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులకు సమాచారం అందింది. ఘట్‌కేసర్ సీఐ సైదులు తెలిపిన వివరాల ప్రచారం.. అంబేద్కర్‌నగర్ బుడగ జంగాల కాలనీలో పత్తి నర్సింహ నివాసం ఉంటున్నాడు. అతడికి భార్య భారతమ్మ, ఇద్దరు కుమారులున్నారు. వీరికి ఇల్లు,115 గజాల ఖాళీ స్థలం ఉన్నది. స్థలం అమ్మి అప్పులు తీర్చాలంటూ భార్య, పిల్లలు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. నర్సింహ బీబీనగర్‌లో ఉంటున్న తల్లివద్దకు వెళ్లాడు. కుటుంబ సభ్యులు బీబీనగర్‌కు వెళ్లి నర్సింహకు నచ్చచెప్పి తీసుకువచ్చి.. ఇంట్లో గొలుసు, తాళ్లతో కట్టేసి చిత్రహింసలకు గురిచేస్తున్నారు. శుక్రవారం బాధితుడి స్నేహితులు ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం అందించారు. సీఐ ఆధ్వర్యంలో ఘటనను తెలుసుకున్న పోలీసులు బాధితుడి నుంచి దరఖాస్తు తీసుకొని దర్యాప్తు చేపట్టారు.

పకడ్బందీగా..పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

కీసర, మే 3; పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, మేడ్చల్ కలెక్టర్ గౌతమ్‌కుమార్ ప్రిసిడింగ్, అసిస్టెంట్ ప్రసిడింగ్ అధికారులను ఆదేశించారు. కీసర మండలం భోగారంలోని హోలీ మేరి ఇంజనీరింగ్ కళాశాల్లో శుక్రవారం స్ట్రాంగ్ రూం, ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు.

మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్, రిజిస్ట్రేషన్, ఓటరు రిజిస్ట్రేషన్ రిజిస్టర్, ఓటింగ్ సరళిని పరిశీలించారు. మే 8వ తేదీన నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ఉద్యోగులందరూ వినియోగించుకొనుటకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని ఉద్యోగులందరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాఫీగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మార్వో రజని, హసీనా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మల్కాజ్‌గిరి పార్లమెంట్ పోస్టల్ బ్యాలెట్‌పై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్‌కుమార్

రాయిలాపూర్ బీఆర్ఎస్ కమిటీ ఏర్పాటు



రాయిలాపూర్ గ్రామ బీఆర్ఎస్ నూతన కమిటీని శుక్రవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అధ్యక్షుడుగా శ్రీనివాస్‌రెడ్డితో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు రఘుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్‌రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, రాజిరెడ్డి, మహేందర్, సలీం, రాంచంద్రారెడ్డి, జనార్దన్ రెడ్డి, వంశీ, గోవర్ధన్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, సాయినాథ్ రెడ్డి, అంతిరెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు.

- మేడ్చల్ రూరల్

జోరుగా గడపగడపకు..

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా శుక్రవారం కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షుడు రవీందర్, నాయకులతో కలిసి పలు డివిజన్లలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, డివిజన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

- పీర్జాబిగూడ

బీజేపీని ఓడించాలి

రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్న బీజేపీని ఓడించాలని సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం అన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్ సీపీఎం కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీపీఎం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి ఎన్నికల మ్యానిఫెస్టోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎర్ర అశోక్, చంద్రశేఖర్, శ్రీనివాసులు, చింతల యాదయ్య, రాథోడ్ సంతోష్, రాజశేఖర్, సబితా, శంకర్, శ్రీనివాస్, నరేశ్ పాల్గొన్నారు.

- చర్లపల్లి

CAUTION NOTICE

The General Public is hereby informed that my clients Sri Sujit Kumar, S/o. Gopal Krishna Thakur, and Smt. Priyanka W/o Sujit Kumar both are R/o. Flat No. 105D, Navya Nu Life, Sheelanagar area, Gajuwaka Peddagantayada, BHPV Vishakapatnam, Andhra Pradesh presently residing at Hyderabad, have entered an agreement of sale for purchase of Residential Duplex House on Plot Bearing No. 190 Eastern Part, Admeasuring 133.33 Sq.yards or equivalent to 111.46 Sq. Mtrs., (Out of 400.00Sq.Yards) Constructed with Built up area of 1392.41 Sq.Feet of RCC Roof in Ground & First Floors, in Part of Survey No.658, Situated at SHALIVAHANA ENCLAVE, Yellareddyguda, Kapra Under GHMC, Kapra Circle & Mandal, Medchal-Malkajgiri District with Smt.K.Seetha Kalyani W/o. K.Pavan Kumar, Represented by her Regd.GPA holder Sri.K.Vaddaboina Prasad S/o.Kondareddy R/o. Panduru, Prakasham Dist. Andhra Pradesh.
If any person or persons having any sort of objections,claim, right,title or interest of whatsoever in the nature in the respect of the above mentioned property, than they shall contact the undersigned along with all relevant/ authenticated documents relating to their claims within seven days from the date of publication of this notice thereafter our clients shall proceed further and any claims or on objections received thereafter shall be deemed to have been waived.

Sd/- P. JYOTHI REDDY, Advocate
H.No. 1-4-158/160A,
Saipuri Colony, Sainikpuri,
Medchal-Malkajgiri Dist-500094
Mobile No.9959807253